




సంక్షేమ పథకాలే ధ్యేయం

ప్రజాశక్తి-పొదలకూరు: రాష్ట్రానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఎవరూ ఊహించని, ఆశించని స్థాయిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నందివాయి, అయ్యగారి పాలెం గ్రామాల్లో శుక్రవారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కూడా తప్పనిసరిగా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు.కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మండల వైసిపి నాయకులు జి. గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఏనుగు శశిధర్ రెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, పెంచల ప్రసాద్, ఎం.శేఖర్, మద్దిరెడ్డి రమణారెడ్డి, కె.నరసయ్య ,చెంచు రామయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కాకాణి

మోడీని గద్దె దించండి..దేశ ప్రజలను కాపాడండి



పంటపాలెంలో



కందమూరులో



నెల్లూరురూరల్లో

ముత్తుకూరు

మండలంలోని పంటపాలెం పంచాయతీలో ప్రచార భేరి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలని ప్రవేటీకరిస్తూ దేశ సంపదనంతా అదానీ, అంబానీలకు కట్టబెడుతుందన్నారు. పోలవరం ప్రాజెక్టు ప్రత్యేక హోదా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అమరావతి నిర్మాణం చేపడతామని చెంబుడు నీళ్లు ఒక ఇసుక రాయి చొప్పున రాష్ట్ర ప్రజలు తీసుకొని వాలని చెప్పిన మాటలను వారు ప్రక్కనపెట్టారు. ఈ రాష్ట్రంలోని వైసిపి ప్రతిపక్షంలో ఉన్న టిడిపి, జనసేన పార్టీలు బిజెపికి తొత్తులుగా వ్యవహరిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య, సిపిఐ సర్వేపల్లి నియోజకవర్గం కార్యదర్శి కొమారి నందయ్య, సిపిఎం సీనియర్ నాయకులు నక్క రాఘయ్య, షేక్ మస్తాన్, నక్క శ్యాంప్రసాద్, సిపిఐ నాయకులు డబ్బు ఏడుకొండలు, సిపిఎం నాయకులు దుంపల ఏడుకొండలు, ఎర్రం నాగరాజు, కాకి శేషయ్య, చేవూరు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లూరు

మండల కేంద్రంలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజలకు, వ్యాపార వర్గాలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న మోడీ విధానాలను వ్యతిరేకంగా ఈ నెల 14 నుండి 30వరకు వామ పక్షాల ఆధ్వర్యంలో ప్రచార నిర్వహం చారు. అందులో భాగంగా గుడ్లూరులో ఈ ప్రచారం నిర్వహిస్తున్నారు. దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతూ, ప్రజలకు భారాలు వేసి ఇబ్బంది పెడుతుందన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకానికి మోడీ అన్యాయం చేస్తుంటే, వైసిపి, టీడీపీ, మోడీకి జపం చేస్తూ ఆంధ్ర ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఇట్టి పరిస్థితుల్లో బీజేపీని ఓడించి, దేశాన్ని కాపాడు కోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, ఎం జాలయ్య, జి.ప్రసాద్, దామా కష్టయ్య, లక్ష్మి, సిపిఐ మండల కార్యదర్శి జలదంకి రమణయ్య పాల్గొన్నారు.

నెల్లూరురూరల్లో

సిపిఎం, సిపిఐ కేంద్ర కమిటీ పిలుపుమేరకు రూరల్ సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో ప్రచార భేరి కార్యక్రమం అయ్యప్ప గుడి సెంటర్ ప్రాంతంలో నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య మాట్లాడుతూ. 8 సంవత్సరాలు అధికారంలో ఉన్న మతోన్మాద బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తుందన్నారు. మోడీ ప్రభుత్వ గద్దె దింపాలని దేశాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కొండ ప్రసాద్. కిన్నెర కుమార్. సంపత్ కుమార్. ఎస్‌కె. కరేషా. కృష్ణ. పెద్దిరాజు. శేఖర్. చిన్న మేస్త్రి. రమణయ్య. ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

కందమూరులో

ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలను అవలంభిస్తున్న మోడీని ఇంటికి సాగనంపాలని కోరుతూ రూరల్ మండలం కందమూరు గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి అలూరు తిరుపాలు మాట్లాడుతూ,దేశ ప్రజలపై పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు నిత్యవసర సరుకుల ధరలను విపరీతంగా పెంచారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బిజ్జం బాబిరెడ్డి, పర్వూరు ప్రకాశయ్య, పోలేపల్లి పెంచలయ్య, అరుమాళ్ల సీనయ్య, దాసారు మస్తానయ్య, బిజ్జం కష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గుడ్లూరులో

గోడౌన్లలో కలెక్టర్ తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు: ఈవీఎం గోడౌన్ వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్లను పలు రాజకీయ పార్టీల ప్రతి నిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గోడౌన్ లోని ఈవీఎంలు, వివి ప్యాట్లు, బ్యాటరీలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ తాళం సీల్ తీయించి పరిశీలించారు. రిజిష్టర్లో సంతకం చేశారు. గోడౌన్ పరిసరాల్లో భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో తహశీల్దార్ నిర్మలానంద బాబా బిజెపి, వైసిపి, టిడిపి, సిపిఎం ప్రతినిధులు శీను, అశోక్, మురళీధర్ రెడ్డి ,సురేంద్రబాబు, దయాకర్, శ్రీరాములు తదితరులు ఉన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు

కొండా యపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాల వార్షికోత్సవం ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన జిఎస్‌టి అసిస్టెంట్ కమిషనర్ ఉషారాణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ ముందుకు సాగితే ఉన్నత శిఖరాలు అధిరోహించడం కష్టమేమీ కాదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్యా రాణి ,మాధవి వాలంటీర్లు వినీత ,రాశి , పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా

ప్రజాశక్తి-నెల్లూరు

క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే గహ వ్యర్థాలను అందించాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే జరిమానాలు విధిస్తామని కమిషనర్ వికాస్ మర్మత్ హెచ్చరించారు. స్థానిక పొదలకూరు రోడ్, క్యాన్సర్ ఆసుపత్రి సమీపంలోని 34/1,34/2 సచివాలయాల్లో శానిటేషన్ మస్టర్ పాయింట్లను కమిషనర్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో ఇన్వెక్షన్ రిజిస్టర్ తో పాటు స్పందన రిజిస్టర్ ను సరిగా మైంటైన్ చేయాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయరాదని అవగాహన కల్పిస్తూ సచివాలయాల పరిధిలోని ప్రతీ ఇంటికి నోటీసులు అందించాలని శానిటరీ సిబ్బంది కార్యదర్శులకు సూచించారు.

రూపాయికే టిడ్కో గృహం అందజేత

ప్రజాశక్తి-కావలి: లక్షలాది రూపాయల అప్పుతో గత టీడీపీ ప్రభుత్వం లబ్ధిదారులకు అంటగట్టాలనుకున్న టిడ్కో గహాలను, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అన్ని మౌలిక వసతులు కల్పించి, నివాస యోగ్యంగా తయారు చేసి లబ్ధిదారులకు కేవలం ఒక్క రూపాయికే అందజేస్తున్నారని రాష్ట్ర పురపాలక శాఖా మాత్యులు ఆది మూలం సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరు జిల్లా కావలి పట్టణంలోని మద్దూరు పాడులో నిర్మించిన "టిడ్కో" గహాలను మంత్రి ఆదిమూలపు సురేష్ లబ్ధిదారులకు అందజేశారు. వారికి ఇంటి పట్టాతో పాటు తాళాలను అందజేసి, అయన సమక్షంలోనే లబ్ధిదారులను గహ ప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా రాజ్య సభ సభ్యులు బీద మస్తాన్ రావు రిబ్బన్ కత్తిరించి, శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆది మూలం సురేష్ మాట్లాడుతూ మొదటి విడత సుమారు161.11కోట్లతో నిర్మించిన 2112 గహాలను అన్ని మౌలిక సదుపాయాలను సమకూర్చి, పేదలకు అందజేశామన్నారు. పూర్తిస్థాయిలో రోడ్లు, విద్యుత్, మంచినీటి సరఫరా, వాటర్ ట్యాంక్ నిర్మాణం, పార్క్, జిమ్ ఏర్పాటు, ఇళ్ల సముదాయం చుట్టూ ప్రహరీ గోడ మొదలైన అన్ని మౌలిక వసతులతో ప్రభుత్వం టిడ్కో ఇళ్లను సుందరంగా తీర్చిదిద్దారని తెలిపారు. రాష్ట్రంలో 300 చదరపు అడుగుల టిడ్కో ఇళ్లకు సంబంధించి లక్షా 40 వేల ఇళ్లపై ప్రభుత్వం 10 వేల కోట్ల రూపాయల భారం భరించి మహిళా లబ్ధిదారులకు అందచేస్తున్నట్లు తెలిపారు.



టిడ్కో ఇళ్లను ప్రారంభిస్తున్న మంత్రి ఆదిమూలం

రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు మాట్లాడుతూ, సొంత ఇల్లు కలిగిఉండటం సామాన్యులందరి కలని నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు 30 లక్షల మంది మహిళలకు ఇంటి పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించే కార్యక్రమానికి సిఎం శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు శ్రీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఎపి టిడ్కో చైర్మన్ ప్రసన్న కుమార్, డైరెక్టర్లు రాఘవ రావు, కె. నాగేశ్వరి, గోపాల్ కష్ణా రెడ్డి, జాన్ సైమన్ , ఉమాశంకర శాస్త్రి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, ఆర్‌డిఒ శీనా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మే15న నుడా కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి-నెల్లూరు

మే 15వ తేదీ లోగా రూరల్ నియోజకవర్గ గ్రామ దేవత ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి పాదాల చెంత ఎన్.టి.ఆర్. నెక్లెస్ రోడ్డు - గణేష్ ఘాట్ అభివద్ధి పనులు ప్రారంభం కాకపోతే అందరిని కలుపుకొని నుడా ఆఫీసును పెద్దఎత్తున ముట్టడిస్తామని రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రకటించారు. శుక్రవారం మినీ బైపాస్ రోడ్డు ప్రాంతంలోని నుడా కార్యాలయానికి చేరుకొని నుడా వి.సి బాపిరెడ్డిని కలిసి ఎన్.టి.ఆర్. నెక్లెస్ రోడ్డు – గణేష్ ఘాట్ అభివద్ధి పనులతోపాటు పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంపై చర్చించారు. ఆయన మాట్లాడుతూ గతంలోకేంద్ర మంత్రిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఉన్న సమయంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబ ాబునాయుడు, మున్సిపల్ శాఖ మంత్రిగా వ్యవహరించిన పొంగూరు నారాయణ, నాటి మేయర్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి సమిష్టి కృషితో ఎన్‌టిఆర్ నెక్లెస్ రోడ్డు, గణేష్ ఘాట్ అభివృద్ధి పనులు నిర్వహణకు రూ. 30 కోట్ల వ్యయంతో అనుమతులు తీసుకోచ్చా రన్నారు. రూ.12 కోట్ల నిధులు విడుదల కావడంతో పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్లు కొంత మేరకు పనులు నిర్వహించా రన్నారు. సమావేశంలో రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అనుచర కార్పొరేటర్లు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలన

ప్రజాశక్తి-రాపూరు: డిపోను ఆకస్మిక తనిఖీ చేసిన రీవిజినల్ మేనేజర్ పివి శేషయ్య డిపోలో బస్సులో మెయింటెనెన్స్, కెఎం పి ఎల్ రికార్డ్స్ పరిశీలించారు. అనంతరం బస్టాండ్ ప్రాంగణంలోని బాత్రూంలు, క్యాంటీన్, దుకాణాలను పరిశీలించి తదుపరి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా రాపూరు డిపో బస్టాండ్ ను విజిట్ చేయడం జరిగిందని తెలిపారు. ఒకటవ తేదీ నుంచి జరగబోవు పెంచలకోన తిరునాళ్లకు మొత్తం 120 బస్సులను ఆర్టీసీ నడుపుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట రాపూరు డిపో మేనేజర్ వై.అనిల్ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాము, ఎం ఎఫ్ హనుమాన్ సింగ్ అధికారులున్నారు.



తిరుమలకు పాదయాత్ర

ప్రజాశక్తి-వెంకటాచలం: మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గెలుపుకోసం టీడీపీ మండల అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని అనికేపల్లి నుంచి తిరుమలకు పాదయాత్ర, తిరుమలకు కాలినడకన పాదయాత్రగా బయలుదేరారు. రాజా యాదవ్, ఆయన మిత్ర బందం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అనికేపల్లి నుంచి తిరుమలకు కాలినడకన 160 కిలోమీటర్లు మూడు రోజుల పాటు పాదయాత్ర మండలంలో దారి పొడవునా పాదయాత్రకు మద్దతు పలికారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు రాబోయే ఎన్నికల్లో తిరిగి రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావాలని, సర్వేపల్లి నియోజకవర్గం నుంచి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అఖండ మెజార్టీతో శాసనసభ్యునిగా గెలుపొందాలని, రాష్ట్ర భవిష్యత్తు కోసం మరల చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూ అనికేపల్లి నుంచి తిరుమలకు తన మిత్ర బందంతో కలిసి కాలినడకన పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. పాదయాత్రలో బి.మస్తానయ్య, గుమ్మా పెంచలయ్య, తాలూరి హరిప్రసాద్, బి. పెంచలయ్య, పులి హరికష్ణ, లోకేష్, మందల పవన్ కుమార్, సురేష్, బాబి, వెంకటేశ్వర్లు, ఆనంద్ తదితరులున్నారు.



కాలినడకన వెలుతున్న దృశ్యం

టిడిపిపై విమర్శలు మానుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు: రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున కళ్ళుండి చూడలేని కబోదిలా టిడిపి నాయకులపై ఆరోపణలు చేస్తూ మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే శుక్రవారం తెలిపారు. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎర్రగొండపాలెం పర్యటనకు వస్తున్న సందర్భంగా మంత్రి ఆదిమూలపు సురేష్ బాబు ఎలాగైనా చంద్రబాబు నాయుడు పర్యటనను అడ్డుకోవాలని కుట్రపూరితమైన ఆలోచనతోటి తన అనుచరులతో కలిసి రోడ్డుపైకి వచ్చారన్నారు. నిరసన తెలియజేసే ప్రయత్నంలో భాగంగా అసహనానికి గురయ్యారన్నారు. జగన్ మోహన్ రెడ్డి దళితులను అవమానిస్తూ, అవహేళన చేస్తూ సంక్షేమరంగంలో, అభివద్ధి రంగంలో పక్కన పెడుతున్న మాట్లాడలేని నిస్సహాయస్థితిలో, అయోమయంలో ఉన్న వైసిపిలోని దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్‌లు, సలహాదారులు సీనియర్ నాయకులను చూస్తే జాలి వేస్తుందని మోషే ఆవేదన వ్యక్తం చేశారు.



గోచిపాతల మోషే

నేడు ప్రచారభేరి బహిరంగ సభ

ప్రజాశక్తి -కందుకూరు: ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపుదాం. దేశాన్ని కాపాడుకుందాం అనే నినదాంతో ఈ నెల 29న శనివారం సాయంత్రం 4గం.లకు కందుకూరు అంబేద్కర్ బొమ్మ వద్ద సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో బహిరంగ సభ జరుగుతుందని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్.ఏ గౌస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎస్ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య, సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మామిళ్ళపల్లి మోహన్ రావు, సిపిఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, తదితరులు పాల్గొంటారని

ఇంటర్మీడియట్ ఫలితాల్లో విశ్వ సాయి విజయాలు

ప్రజాశక్తి-నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రథమ, ద్వితీయ ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యంత మార్కులు సాధింపచేసి విశ్వ సాయి మరోసారి ప్రభంజనం చాటింది. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులుగా నిలిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందిస్తూ సీనియర్ అధ్యాపక బందం కలిగి ప్రణాళిక యుక్త విధానాలు అనుసరించబట్టే విశ్వ సాయి కళాశాల పంచి ఫలితాలు సాధిస్తుందన్నారు. జూనియర్ ఇంటర్మీడియట్ ఎంపీసీలో 470 మార్కులకు గాను 464 ఎన్.అంజన 463 జి. నవీన్ కుమార్ 463 రుషిత రెడ్డి 463 ఎం.వేద విశ్వత 463 బైపీసీలో 440 మార్కులకు గాను 435 పి. దివ్య 435 ఎం సాయి హర్షిత 434 ఎం యశ్వంత్ కుమార్ 434 షేక్. మహబీనా 434 ఎస్ దీక్షిత 434 డి. అస్మిత మార్కులు సాధించారు. ఎం.ఇ.సి. లో 500 మార్కులకు గాను 489 ఎండి గుఫ్రాన్ మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్మీడియట్ ఎంపీసీలో 1000 మార్కులకు గాను 987 ఎన్ సుమంత్ 986 వి. శివజ్యోతి 986 కే శ్రీ సాయి యశస్వి 985 వై. మౌనిష 985 ఎన్. శశిధర్ రెడ్డి 985 పి. తనుశ్రీ మార్పులు సాధించారు. బైపీసీలో 1000 మార్కులకు గాను 987 బి. రాహుల్ ఈశ్వర్ 987 ఆర్.సుష్మ 987 పి.వి. నాగ యశస్విని 986 డి.జాహ్నవి మార్కులు సాధించారు ఎం ఈ సి లో 1000 మార్కులకు గాను 953 ఇ.వి.రుశ్మిత మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు టీచింగ్ స్టాఫ్ అభినందిస్తూ ఇకముందు పై చదువులోనూ ఇదే స్ఫూర్తితో విజయాలు సాధించాలని శుభాభినందనలు తెలియజేశారు.



డిఎస్‌పికి సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు: ప్రజలను విడిచి వెళ్లడం కొంత బాధగా ఉందని కందుకూరు డిఎస్‌పి కండే శ్రీనివాసులు ఉద్వేగంగా అన్నారు. కందుకూరు నుంచి రాజమండ్రి సౌత్‌కు డిఎస్‌పి కండే శ్రీనివాసులు బదిలీపై వెళుతున్న సందర్భంగా శుక్రవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిఎస్‌పి మాట్లాడుతూ కందుకూరు ప్రజలను వీడి వెళ్లడం ఎంతో బాధగా ఉందన్నారు. తన ఉద్యోగ కాలంలో ఐదు సంవత్సరాల నాలుగు నెలలు కందుకూరు పట్టణంలో సిఐ, డీఎస్పీగాను పనిచేశానన్నారు. బహుశా ఏ ఉద్యోగి ఇన్ని రోజులు పనిచేసి ఉండరని, కందుకూరు ప్రజలకు సేవ చేసే అదష్టం తనకు దక్కిందన్నారు. శాసనసభ్యులు మహీధర్ రెడ్డి సహకారంతో, కందుకూరు నియోజకవర్గ ప్రజల సహకారంతో ఎన్నో ఎన్నికలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. తాను ఎక్కడికి వెళ్లినా కందుకూరు ప్రజలు తన హదయంలో చిరస్థాయిగా ఉంటారన్నారు. తానంటే కందుకూరు మీడియా వారికి ఎంతో గౌరవం అని చిన్న చిన్న పొరపాట్లు చేసినప్పటికీ పెద్ద మనసుతో తనకు సహకరించారన్నారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులకు మరొకసారి ధన్యవాదాలు తెలిపారు. సీనియర్ పాత్రికేయులు పోరూరి చంద్ర శేఖర్ మాట్లాడుతూ సమర్థమంతమైన డిఎస్‌పి కండే శ్రీనివాసులు అని అన్నారు. ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ ఎంతో దైవ భక్తి కలిగిన మానవతావాది డీఎస్పీ కండే శ్రీనివాసులు అని అన్నారు. అనంతరం మీడియా మిత్రులు ఘనంగా సన్మానించారు.



సన్మానిస్తున్న దృశ్యం

బిజెపి నియంతృత్వ పాలనకు అడ్డుకట్ట

ప్రజాశక్తి-నెల్లూరు: దేశంలో ప్రస్తుతం బిజెపి నరేంద్రమోదీ పాలనలో భారత రాజ్యాంగ విలువలు కనుమరుగైపోతూ ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్వీర్యం అవుతున్న క్రమంలో కర్ణాటక రాష్ట్రంలో జరగబోతున్న ఎన్నికలు కేంద్ర ప్రభుత్వ నియంతత్వ పాలనకు అడ్డుకట్ట వేయడం తథ్యమని ఏపి కాంగ్రెస్ పార్టీ ఆస్తుల పరిరక్షణ కమిటీ చైర్మన్ , జిల్లా కంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి జోస్యం చెప్పారు.శుక్రవారం ఈమేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఏఐసీసీ పిలుపు మేరకు ఏపీసీసీ ఆదేశాలతో కర్ణాటక రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించడం కోసం కర్ణాటక ఎన్నికల ప్రచారంలో ముఖ్య అతిథిగా పాల్గొంటున్నట్లు తెలిపారు.

బ్యాగులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎపిఎస్ఎస్‌డిసి స్కిల్ హబ్‌లో శిక్షణ పొందిన 26 మంది నిరుద్యోగ యువతీ, యువకులకు శుక్రవారం బ్యాగులు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. పోర్ట్, ఎపెక్స్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించి వారు శిక్షణ పొందిన డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్స్ పూర్తి చేసినందుకు కళాశాల ప్రిన్సిపల్ కె.మస్తానయ్య, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ హెడ్ కె.చంద్రశేఖర్ సివిల్ డిపార్ట్మెంట్ హెడ్ ఎస్‌కె రియాజుద్దీన్, ఇంగ్లీషులో అధ్యాపకురాలు జి.అనురాధ, ఇమ్రాన్ ఖాన్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లతో పాటు బ్యాగులు పంపిణీ చేశారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-లింగసముద్రం: మండలంలోని చినపవని ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామ కొండవనాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దామా సీతారామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో క్రమ శిక్షణతో కూడిన విద్యను అందిస్తారన్నారు.ప్రవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పని చేస్తున్నా యని,తల్లి దండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని చెప్పారు.గ్రామా ఎంపిటిసి సభ్యురాలు తూమాటి గిరిజమ్మ సర్పంచ్‌తో కలిసి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని ఆకర్షించాయి. కార్యక్ర మంలో స్కూల్ కమిటీ చైర్మన్ దామా సురేష్, ఉపాధ్యాయులు, శ్రీనివాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



కాలువలు నిర్మించాలి

ప్రజాశక్తి-గుడ్లూరు: మండలంలోని గ్రామంలో సిసి రోడ్లకు ఇరువైపుల సైడ్ కాలువలు నిర్మించాలని స్థానిక ఎస్‌సి కాలనీవాసులు ఎంఎల్ఎ దష్టికి తీసుకువచ్చారు. కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డికి చేరుకొని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సూర్య నారాయణ సింగ్, ఎంపిడిఒ శ్రీనివాసులురెడ్డి, జెడ్‌పిటిసి కె బాపిరెడ్డి, ఎంపీపీ పులి రమేష్, గ్రామ సర్పంచ్ చిత్తారి లక్ష్మమ్మ, పిఆర్జెఇ ఇమ్మానుయేలు, అసిస్టెంట్ ఇంజినీరు రాజశేఖర్ , డాక్టర్ మారుతీ రావు, విద్యుత్ ఎఇ శ్రీనివాసులు, హౌసింగ్ ఎఇ గౌస్ బాషా, గాజుల కిషోర్, గొర్ల రమేష్, సిత్తారి మాధవ, పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మారుద్దాం

ప్రజాశక్తి-నెల్లూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని విభాగాల సమన్వయంతో, సమిష్టి కృషితో మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ పిలుపు నిచ్చారు. శుక్రవారం నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి ఎన్‌సిఓఆర్‌డి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులు మాట్లాడుతూ భావితరాల భవిష్యత్ పై మాదకద్రవ్యాల ప్రభావం పడకుండా కాపాడుటయే ప్రధాన లక్ష్యం పనిచేయాలని పోలీసు సిబ్బందికి పిలుపు నిచ్చారు. మాదకద్రవ్యాలకు లేదా మత్తు పదార్థాలకు బానిసైన వారికి జిజిహెచ్ నందు ప్రత్యేక కౌన్సెలింగ్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల జిల్లా పోలీసు యంత్రాంగం 60 కేజీల గంజా సీజ్ చేసి, దాని మూలాలను రాష్ట్ర వ్యాప్తంగా వెలికి తీసి, ముద్దాయిలపై కఠిన చర్యలు తీసుకున్నందుకు పోలీసు అధికారులను ప్రత్యేక అభినందించారు. ప్రత్యేకించి గ్రామాలలో సేవలు అందించే వైద్యులు, మత్తుపదార్థాలు సేవించిన ఆనవాలు కలిగిన వ్యక్తులను గుర్తించి వెంటనే ఉన్నతాధికారుల దష్టికి తీసుకురావాలన్నారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల దుష్పరిణామాలను వివరిస్తూ, స్కూల్స్, కళాశాలలో విస్తతంగా అవగాహన కల్పించా లన్నారు. ముఖ్యంగా హోర్డింగులు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని, విద్యాసంస్థలు, మాల్స్, గోడల పై టోల్ ఫ్రీ నెంబర్ ప్రదర్శించాలని, ప్రజలలో స్వచ్ఛంద మార్పును తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో పోలీసు ఉన్నతాధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

మహాకవి తిక్కన సాంస్కృతిక వేదిక ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు

డాక్టర్ శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో మహాకవి తిక్కన సాంస్కృతిక వేదిక వేదికను మాజీ శాసనమండలి సభ్యులు విటపు బాలసుబ్రహ్మణ్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో సాంస్కృతిక రంగంలో అనేక కార్యక్రమాలు నిర్వహించాలని అనేక కళా సంస్థలు కవులు కళాకారులు భాగస్వామిలై సాంస్కృతిక రంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహాభారతాన్ని 16 పర్వాలు రచించిన తిక్కన మన జిల్లా వాసి కావడం ఆయన పేరు మీద సాంస్కృతిక వేదిక ఏర్పాటు చేయడం మంచి పరిణామన్నారు.మే 6 తేదీన డాక్టర్ శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు.కార్యక్రమంలో శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం చైర్మన్ సిహెచ్ రాజగోపాల్, ఆర్ నగేష్ , సాంస్కృతిక విభాగం కన్వీనర్ ఎం.పుల్లయ్య ,పి.విజయ్ కుమార్, సాహితీ స్రవంతి కార్యదర్శి పి. గోపీనాథ్ ,ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు డాక్టర్ ఎంవి రమణయ్య, గౌస్ బాషా, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శేషయ్య, అధ్యక్షులు వేణు, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పిల్లల కిడ్నాపర్ అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలో జనసాంద్రత అధికంగా ఉన్న ప్రాంతాల్లో తచ్చాడుతూ చంటి పిల్లలను కిడ్నాప్ చేసి తప్పించుకొని తిరుగుతున్న ఓ మహిళను ప్రజల సహకారంతో దర్గామిట్ట పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం దర్గామిట్ట ప్రాంతంలోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం ప్రాంతంలో అమ్మవారి మాలదారణలో తిరుగుతున్న మహిళను భక్తులు గుర్తించారు. వెంటనే దర్గామిట్ట పోలీసులకు సమాచారం అందజేశారు. భక్తుల నుంచి సమాచారం అందుకున్న దర్గామిట్ట పోలీసు స్టేషన్ అధికారి సీతారామయ్య మహిళను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. అందులో భాగంగా గతంలో ఇదే ప్రాంతం నుంచి ఓ బాలుడిని అపహరించి, ఆ బాలుడి మెడలోని బంగారు చైను దొంగలించి ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఇదే మహిళ వదిలి వెళ్ళినట్లు సిసి పుటేజీలో గుర్తించారు.

బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలి



మాట్లాడుతున్న సిపిఎం, సిపిఐ నాయకులు

ప్రజాశక్తి - కావలి

ప్రజావ్యతిరేక, నిరంకుశ, నియంతృత్వ, మతోన్మాద పోకడలతో కేంద్రంలో పరిపాలిస్తున్న నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదింపి, దేశాన్ని కాపాడుకుందామని సిపిఎం-సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం కావలి ఏరియా ఆసుపత్రి సెంటర్ నుండి శ్రీపొట్టిశ్రీరాములు సెంటర్ వరకు ఉభయపార్టీల నాయకులు, కార్యకర్తలతో "వామపక్ష ప్రచారభేరి" ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, జిల్లా రైతుసంఘం కార్యదర్శి పులిగండ్ల శ్రీరాములు, సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు, రైతుసంఘం జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య, జిల్లా సిపిఐ సమితి కార్యదర్శి దామా అంకయ్య ర్యాలీని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం పెను ప్రమాదంలో పడిందన్నారు. దానిని కాపాడుకోవడానికి మనం జాతీయోద్యమస్ఫూర్తితో మళ్లీ ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. నరేంద్రమోడీ పెద్దనోట్లు రద్దు చేసి, నల్లధనాన్ని బయటకు తీసి ప్రతిపేదవాడి బ్యాంకు అకౌంట్లలో రూ.15లక్షలు వేస్తానని ప్రజలకు హామీనిచ్చి, కార్పొరేట్లకు సహకరించి, వారి ఎదుగుదలకు బాగా సహకరించారని విమర్శించారు. 40 కోడ్‌లతో ఉన్న చట్టాలను 4 కోడ్‌లకు కుదించి, నల్లచట్టాలను తెచ్చి, రైతులపై ప్రయోగించారని దుయ్యబట్టారు. ఆసమయంలో రైతులు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తే భయపడి నల్లచట్టాలను రద్దు చేసి, రైతులకు క్షమాపణ చెప్పాడన్నారు. దేశంలో ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలకు అంతులేకుండా పోయిందన్నారు. రాజ్యాంగానికి మూలస్తంభాలుగా ఉన్న స్వాతంత్ర్యం ప్రజాస్వామ్యం, లౌకికతత్వం సామాజిక న్యాయం విలువలను కాలరాస్తుందని విమర్శించారు. ప్రజావ్యతిరేక, మతతత్వ, నియంతృత్వ పాలన సాగిస్తున్న మోడీ ప్రభుత్వాని గద్దెదించేందుకు ప్రజలు ఉద్యమాలకు కలసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, నాయకులు ఎస్.వెంకయ్య, కె.జాన్, వై.కృష్ణమోహన్, పి.పెంచలనరసింహం, సిపిఐ ఏరియా కార్యదర్శి కె.నాగరాజు, చేవూరు కొండయ్య, సిఐటియు, ఎఐటియుసి, రైతు, వ్యకాసం నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

బిజెపిని సాగనంపుదాం.. దేశాన్ని కాపాడుదాం..

ప్రజాశక్తి బిట్రగుంట : దేశంలో మతోన్మాద శక్తిగా వ్యవహరిస్తున్న బిజెపిని సాగనంపుదాం దేశాన్ని కాపాడుదాం.. అని జిల్లా కమిటీ సభ్యులు తాళ్లూరి మాలాద్రి, సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య, సిఐటియు మండల కార్యదర్శి చల్ల నరహరి పేర్కొన్నారు. వామపక్షాలు తలపెట్టిన ప్రచారభేరి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కోవూరుపల్లి, కడనూతల, అల్లిమడుగు, ఉమామహేశ్వరపురం, జువ్వలదిన్నె, బోగోలు, తెల్లగుంట, కొత్తూరు, నాగులవరం, జెపి గూడూరు, ఏనుగు బావి, కొండ బిట్రగుంట గ్రామాల్లో ప్రచారం చేసి కరపత్రాలు



పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రతిఒక్క వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వాలను నిలదీయాల్సిన సమయం ఆసన్నమైందని, లేకపోతే మన భవిష్యత్తు అంధకారంలో పడిపోతుందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వంలో సామాన్యుడు బతకలేని పరిస్థితులు తీసుకొని వచ్చారని గ్యాస్, కరెంటు, డీజిల్, పెట్రోలు ప్రతిఒక్క వస్తువులపై రేట్లు పెంచి సామాన్యుడు బతకలేని పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం తీసుకొని వస్తుందన్నారు. కార్పొరేట్ సంస్థలైన ఆదాని గ్రూపునకు ప్రభుత్వ ఆస్తులను ధర దత్తం చేస్తున్నారని, బ్యాంకులను, రైల్వేలను రైల్వే సంబంధించిన ఆస్తులను అదానీ సంస్థలకు అందజేస్తున్నారన్నారు. 75 సంవత్సరాల క్రితం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని సైతం నేడు మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. అదాని గ్రూప్‌నకు అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని నిర్మించుకుంటున్నారని, ప్రజలు తిరగబడే సమయం ఆసన్నమైందని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పోట్లూరి శ్రీనివాసులు, మండల సిఐటియు ఉపాధ్యక్షుడు అన్వర్ భాషా, వామపక్షాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్

'గృహకల్ప' లబ్ధిదారులకు అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని గండిపాలెం వెంగళరావు నగర్ పంచాయతీలో ఉన్న జగనన్న గృహకల్ప లబ్ధిదారులకు శుక్రవారం ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గండిపాలెంలో 44 మంది వెంగళరావు నగర్లో 55 మంది జగనన్న ఇళ్లస్థలాలు పొందిన లబ్ధిదారులు గృహాలు నిర్మించుకునేందుకు త్వరితగతిన సిద్ధం కావాలని సూచించారు. గృహ నిర్మాణాలు ప్రారంభిస్తే ప్రభుత్వం తరఫున లక్షల 80 వేలు రూపాయలు పొదుపు సంఘాల ద్వారా బ్యాంకులతో మరికొంత ప్రోత్సాహకాలు అందుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, నవరత్నాల్లో భాగంగా నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేకయించారని తెలిపారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి వచ్చే మరికొన్ని రాయితీలు వివరించారు. గండిపాలెంలో సొంత ఇంటి స్థలాలు నిర్మాణం చేపట్టే ఐదు మంది కలరని వారి కూడా నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. నిర్మాణ పనులు సొంతగా నిర్మించుకోవచ్చు అని లేని పక్షంలో సిబ్బంది సహకారంతో నిర్మాణాలు చేపడతామన్నారు. వీటిపై వాలంటీర్లు లబ్ధిదారుల నుండి వివరాలు సేకరించి లబ్ధిదారులకు నచ్చినట్లు నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. ముందుగా సచివాలయం, పిహెచ్‌సిని తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. ప్రభుత్వం చేపట్టి సర్వేలకు సిబ్బంది సహరించి 100 శాతం పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాపల్లి.భారతీ, మొండ్రు తిరుపతి పంచాయతీ కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ భాషా తదితరులున్నారు.


పనులు పరిశీలిస్తున్న ఎంపిడిఒ

నాడు-నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని గౌరవరం ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను శుక్రవారం ఎంపిడిఒ మధుసూదన రావు పరిశీలించారు. పాఠశాల పనులకు సిమెంటు లేక నాడు-నేడు పనులు ఆగినట్లు ప్రధానోపాధ్యాయులు వివరించారు. సిమెంటు వచ్చిన వెంటనే పనులు వేగవంతం చేస్తామని హెచ్ఎం తెలిపారు. అనంతరం ఆయన పాఠశాల కమిటీ చైర్మన్, పిల్లలతో మాట్లాడారు. వేసవి సెలవులలో జరిగే వియ్ లవ్ రీడింగ్ కార్యక్రమం గూర్చి విశదీకరించి పిల్లల స్థాయిలను బట్టి అన్ని రకాల లైబ్రరీ బుక్స్ వర్కింగ్ రోజున అందించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఆయనవెంట మండల విద్యాశాఖ అధికారి బాలకృష్ణారెడ్డి ఉన్నారు.

ఇన్‌ఛార్జి తహశీల్దార్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా ప్రస్తుత డిప్యూటీ తహశీల్దార్ ఆనందరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మండల తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న హేమంత్ కుమార్ బదిలీపై బోగోలుకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను అధికారుల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.


సచివాలయంలో తహశీల్దారు తనిఖీ

ప్రజాశక్తిబీ-వరికుంటపాడు

మండలంలోని తోటల చెరువుపల్లి సచివాలయాన్ని శుక్రవారం తహశీల్దార్ అబ్దుల్ హమీద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సచివాలయంలో ఎంతమంది సిబ్బంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందజేశారు. తహశీల్దార్ మాట్లాడుతూ సచివాలయం వచ్చే ప్రజలపై సచివాలయ సిబ్బంది గౌరవ మర్యాదలు కలిగి ఉండాలని వారికి సంబంధించిన పనులు సకాలంలో పూర్తయ్యేలాగా చూడాలని కోరారు. సమయపాలనలో ప్రతి ఉద్యోగి సచివాలయానికి హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో విఆర్ఒ కొండయ్య, పంచాయతీ కార్యదర్శి సంపూర్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'ఎస్‌ఆర్‌ఎం' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



ఆత్మకూరు పట్టణంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఎదురుగా ఉన్న ఎస్‌ఆర్‌ఎం కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం 17 మంది విద్యార్థులకు గానూ 900 పైన 8మంది విద్యార్థులు సాధించారు. సుదీప్తి -984, రమ్య - 972 ప్రత్యేక మార్కులు సాధించారు. ఇంతటి విజయం సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను కళాశాల కరస్పాండ్ యాజమాన్యం, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

జిల్లా రగ్బీ జట్టు ఎంపిక

ప్రజాశక్తి-కొడవలూరు

మండలంలోని గండవరం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో జిల్లా రగ్బీ జూనియర్ బాలుర జట్టును శుక్రవారం ఎంపిక చేశారు. జట్టుకు ఉదయగిరి నుంచి టీవీ.మనోహర్, శశికుమార్, వెంకటేష్, సూళ్లూరుపేట నుంచి పీ.జస్వంత్. పీ.మోహిత్ సాయి, గండవరం నుంచి షేక్ సిరాజ్, జే. జ్ఞానేష్ కుమార్, జే.సాగర్, కే.మహిధర్, షరీఫ్, ఫిరోజ్, కార్తీక్, శరత్, సాయి మహంత్లు ఎంపికయ్యారు. ఎంపికైన జిల్లా జట్టు 30, 1తేదీల్లో కర్నూలు ఆదర్శ విద్యా మందిర్ హైస్కూల్లో జరిగే పోటీల్లో పాల్గొంటారని జిల్లా రగ్బీ అసోసియేషన్ కార్యదర్శి, ఉపాధ్యాక్షులు పీ.రమేష్, జే. శ్రావణ్‌కుమార్లు తెలిపారు. ఎంపికైన జిల్లా జట్టు సభ్యులకు సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ సతీష్ క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోచ్ దాసరి వంశీకుమార్, సభ్యులు మల్లిక్, ఎన్.భాను, రత్నం పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఉదయగిరి

దుత్తలూరు విశ్వ భారతి సేవాసంస్థ ఆధ్వర్యంలో ఏనెల్ హాస్పిటల్ నెల్లూరు వారి సహకారంతో సిద్దార్థ హైస్కూల్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు విశ్వ భారతి సేవాసంస్థ అధ్యక్షుడు నర్రావుల పుల్లారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నియోజక వర్గం ఎంతో వెనుకబడిన ప్రాంతమని ఇక్కడి నుంచి ప్రజలు పొట్టచేత పట్టుకొని పలు ప్రాంతాలకు వలస వెళ్తుంటారని జిల్లాకు ఈ ప్రాంత చాలా దూరం కావడంతో ప్రజలు పలు రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కాబట్టి ఈ ప్రాంతంలో నిరుపేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రాంతంలో రక్తదాన శిబిరాలు, కంటి వైద్య



శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పేద ప్రజలకు ఉచితంగా మందులు సైతం అందించటం జరుగుతుందని తెలిపారు. ప్రజలు పలు రకాల ఆరోగ్య వైద్య పరీక్షలు చేసే ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎక్కువగా అనారోగ్యం ఉన్న వారిని డాక్టర్ల చూసిన మేరకు నెల్లూరులో వైద్యం చేయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిద్దార్థ స్కూల్ కరస్పాండెంట్ ఉదయ్‌శంకర్ రెడ్డి, విశ్వ భారతి సంస్థ సభ్యులు ఎం.రాజ, ఎస్.శరత్, వి.శ్రీనాథ్, నాగార్జున, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు సన్మానం

ప్రజాశక్తి-కొడవలూరు

నార్తురాజుపాలెం హైస్కూల్ ప్లస్లోని ఇంటర్ మొదటి సంవత్సరపు విద్యార్థుల ఫలితాలు ఎంతో సంతృప్తినిచ్చాయని డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు కొనియాడారు. ఇక్కడి హైస్కూల్ ప్లస్లో తొలిసారిగా ఫస్టియర్ ఇంటర్ ప్రవేశ పెట్టగా అందులోని విద్యార్థులంతా 100 శాతం ఉత్తీర్ణులవ్వడంతోపాటు ఎంపిసిలో పి.చైతన్య జ్యోతి 470 మార్కులకు గానూ 408 మార్కులు, బైపిసిలో యూ.మనోజ్ఞ 440 మార్కులకు గానూ 399 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. అదేవిధంగా సబ్జక్టుల వారీగా లెక్కలులో ఎ.కీర్తన, కే.సురేష్ బాబు, బోటనీలో ఓ.శ్రీలక్ష్మి, జువాలజీలో డీ.రామాంజనమ్మ ఫిట్స్లో వీ.లక్ష్మిగాయత్రి, కెమిస్ట్రీలో ఎస్.శైలజ, సంస్కృతంలో కే.బాలసుందర్, ఇంగ్లీషులో పీ.హరిబాబులో అత్యధిక మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. వీరందరినీ చలపతిరావు శాలువాలతో సన్మానించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నార్తురాజుపాలెం హైస్కూల్లో తొలిసారిగా ఇంటర్ ప్రవేశ పెట్టగా మొట్టమొదటి బ్యాచ్ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారని తెలిపారు. స్వగ్రామంలోని హైస్కూల్లో ప్రభుత్వం ఇంటర్ ప్రవేశ పెట్టడంతో తన వంతు సహకారం అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు మెరుగైన బోధన అందాలన్న ఉద్దేశంతో డివిజనల్ బోర్డు ఏసీ గది సాంప్రదాయాలను సొంత నిధులతో కల్పించినట్లు తెలిపారు. డివిజనల్ బోర్డు ప్రారంభం రోజున మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించామన్నారు. ఆ విధంగానే విద్యార్థులు ఎంతో పట్టుదలతో మంచి ఫలితాలు సాధించి మాట నిలబెట్టుకున్నారని ప్రశంసించారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపక బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-అల్లూరు : నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని జిల్లా యానాది మహిళా అధ్యక్షురాలు బాపట్ల సత్యవతమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రం స్థానిక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన మహిళపై దాడి చేయడం సిగ్గుచేటన్నారు. దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీలపై దాడులు పెచ్చు మీరిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో మేకపాటి చంద్రశేఖర్ రెడ్డిపై, ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిపై ఏనాడు దాడులు జరగవని కేవలం బలహీనవర్గాలపైనే నిత్యం దాడులు జరుపుతున్నారన్నారు. ముఖ్యమంత్రి ఒక కొత్త ఫార్ములాతో ఈ దాడులకు పాల్పడడం చాలా దుర్మార్గమన్నారు.

అంగన్‌వాడీ లబ్ధిదారులకు అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని బండగనిపల్లి సచివాలయం పరిధిలోని కొత్తపల్లి ఎస్‌టి కాలనీ అంగన్‌వాడీ లబ్ధిదారులకు పంచాయతీ సర్పంచ్ లక్కు రమణమ్మ శుక్రవారం సచివాలయ సిబ్బంది అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారం, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అలాగే బాలింతలు, గర్భిణులు తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రానికి హాజరై ప్రతీరోజూ హాజరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఒక పౌష్టికాహారం మాత్రమే కాకుండా ఎప్పటికప్పుడు ఆరోగ్య పరిరక్షణ కూడా అంగన్‌వాడీ సెంటర్లో బాధ్యతగా తీసుకుంటారని అంగన్‌వాడీ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లక్కు.రవి, పంచాయతీ కార్యదర్శి చినబాబు, మహిళా సంరక్షణ కార్యకర్త సాబియా, డిజిటల్ అసిస్టెంట్ పవన్, అంగన్‌వాడీ కార్యకర్త అమరావతి, బాలింతలు, గర్భిణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-గుడ్లూరు

ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా గుడ్లూరులో మేడే ఘనంగా నిర్వహించాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సిఐటియు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన సిపిఎం స్థూపం దగ్గర ఆటో వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసిన ప్రదేశంలో జెండాలు ఎగురవేయాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులతోటి సిపిఎం కార్యదర్శులు వద్దిశెట్టి జాలయ్య, కొట్టే వెంకయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చిలకపాడు గ్రామంలో ముట్టుకుందు తిరుపతిరెడ్డి కుమారుడు వెంకటేశ్వరరెడ్డి (20) ఐటిఐ విద్యార్థి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లగా, చెట్టుకు చీర కట్టుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుమారుని మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా రోధించారు. దీనితో గ్రామంలో విషాదఛాయాలు అలుముకున్నాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు జిల్లా వైద్యశాలకు తరలించారు. స్థానిక ఎస్ఐ విశ్వనాథరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

దాడి కేసులో ఇద్దరికి జైలు

- రూ.1000 జరిమానా

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పొలం వివాదంలో ఓ వ్యక్తిపై దాడికి పాల్పడిన ఘటనలో ఇద్దరికీ ఐదేళ్ల చొప్పున జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ ఆత్మకూరు అసిస్టెంట్ సెషన్ జడ్జి బి.రాజేష్ శుక్రవారం తీర్పునిచ్చారు. అనుమసముద్రంపేట ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల మేరకు... ఎఎస్‌పేట మండలంలోని చిరమన గ్రామానికి చెందిన ఊటుకూరు, ఊటుకూరు వెంకటేశ్వర్లు, ఊటుకూరు శ్రీనివాసులు అనే వ్యక్తులకు కులాల వద్ద తగాదాలు జరుగుతూ ఉండేవి ఈ క్రమంలో 2018లో ఊటుకూరు గోపాలయ్యపై ఊటుకూరు వెంకటేశ్వర్లు, ఊటుకూరు శ్రీనివాసులు పొలంలోనే దాడికి పాల్పడి గాయపరిచారు. అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి కోర్టుకు పెట్టారు. కోర్టులో విచారణ అనంతరం ఈ మేరకు జడ్జీ రాజేష్ తీర్పు ఇచ్చినట్లు ఎస్ఐ తెలిపారు.

ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కొడవలూరు

త్రైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత ఉగాది తెలుగు క్యాలెండర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సుబ్బారావు శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం క్యాలెండర్లను పోలీసు స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి, తహశీల్దారు తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంత ప్రభోద సేవాసమితి అధ్యక్షుడు డీ.సురమౌళి మాట్లాడారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు శేఖర్ బాబు, శ్రీనివాసరావు, సుమలత లీలావతి, రాజేశ్వరి, శ్రీదేవి, జ్యోతి పాల్గొన్నారు.

'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయతీ పాతకడపలెం గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పాల్గొని కరపత్రాలు పంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోగోలు మండలంలో జూలదిన్నె గ్రామంలో ఏర్పాటు చేసిన షిప్పింగ్ యార్డ్‌తో సముద్ర తీర ప్రాంతంలో ఉన్న మత్స్యకార సోదరులకు నిరుద్యోగ యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి దొరుకుతుందన్నారు. ప్రభుత్వ ఫలాలను ప్రతిఒక్క కుటుంబానికి చేరేలా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో బోగోలు మండలం వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, స్థానిక నాయకులు గోవిందు, మేకల శ్రీను, పెంచలయ్య, ఉదయ్, తోటపల్లి సాగర్, నాయక్ రసూల్, గండూరి శ్రీను, మద్ది బోయిన శేఖర్ యాదవ్, పెండ్లి వెంకటేశ్వర్లు, స్థానిక నేతలు పెద్దకాపు, మత్స్యకారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులతో ఎంఇఒ సమీక్ష

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రధాన ఉపాధ్యాయులు వేసవి సెలవుల్లో చేపట్టాల్సిన నియమ నిబంధనలపై సమీక్ష సమావేశాన్ని ఎంఇఒ షేక్.మస్తాన్ వలీ నిర్వహించారు. శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి అధ్యక్షతన ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వేసవి సెలవు సంబంధించి విద్యార్థులు పాటించా ల్సిన నియమ నిబంధనలు, సోషల్ ఆడిట్‌కు సంబంధించిన శిక్షణ కార్యక్రమం, మనబడి నాడు-నేడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూన్ 5 లోపల అన్ని రకాల కాంపోనెంట్స్ సంబంధించిన పనులు పూర్తి చేయవలెనని, శనివారం మెగా పేరెంట్స్ మీటింగ్‌లో ప్రతి విద్యార్థి ప్రతిభ, వార్షిక ప్రగతిని తెలియజేసి తల్లిదండ్రుల సమక్షంలో వార్షిక ప్రగతి కార్డులను అందజేయలన్నారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఆర్ఎస్ఆర్'లో స్పోర్ట్స్ డే

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా స్పోర్ట్స్ డే జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి రూరల్ సిఐ ఎం.రాజేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ప్రతి వ్యక్తికి ఎంతో అవసరమని తెలుపుతూ క్రమం తప్పకుండా స్పోర్ట్స్, గేమ్స్ గానీ ఆడుతూ ఉన్నట్లయితే బ్రెయిన్ ఉత్సాహంగానూ ఉల్లాసంగానూ ఉంటుందని, మంచి ఆరోగ్యంను ఫిజికల్ ఫిట్నెస్ కలిగి ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే రాజారెడ్డి, ఎఒ ఆర్ వి రమణారెడ్డి, ఎస్ఐ ఆదిలక్ష్మి, అన్ని విభాగాల అధిపతులు, కళాశాల పిడి ఎ.కిరణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి-కందుకూరు

ఆసక్తి, బలోపేతమైన సాఫ్ట్‌వేర్ లాంగ్వేజ్‌ని ఎంచుకొని శిక్షణ పొందితే జాబ్స్ సాధించడమే కాకుండా, జాబ్స్ క్రియేటర్స్‌గా విజయాలను సొంతం చేసుకోవచ్చని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐ.టి) విద్యార్థుల శుక్రవారం ఏర్పాటుచేసిన వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రిన్సిపల్ సిహెచ్ రవికుమార్ మాట్లాడుతూ నాలుగేళ్ల బిటెక్ పూర్తి చేసుకొని వీడ్కోలు సభ జరుపుకొన్న ప్రకాశం యాజమాన్యం, అధ్యాపకుల మనసుల్లో పూర్వ విద్యార్థుల జ్ఞాపకాలు నిలిచే ఉంటాయని సోదాహరణంగా వివరించారు. ఐటి హెచ్ఒడి కె.సుబ్బారెడ్డి మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనలో విద్యార్థుల ఆకాంక్షను ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవహరిస్తూ అందరి మనసులో ప్రకాశం కలకాలం నిలిచిపోతుందన్నారు. సిఎస్ఇ విభాగం అధ్యాపకులు కె. శ్రీహరి, కె.మోహన్ రావు, శ్రీవల్లి, కెవీ శ్రీనివాస రావు పాల్గొన్నారు.



'ప్రకాశం' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -కందుకూరు : వియ్ ఆర్ డిజైన్ ఫ్యూచర్ నినాదంతో మెకానికల్ విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించడం హర్షదాయకమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య నిర్వాహకులను ప్రశంసించారు. మెకానికల్ విభాగం పట్ల చిన్నచూపు ఉన్నా గత సంవత్సరం టిసిఎస్, విప్రో, ఇన్ఫోసిస్ తదితర ఎంఎన్‌సిలలో 55-60 శాతం విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం కాలేజీ సమర్థతకు తార్కాణమని శుక్రవారం నాటి వీడ్కోలు సభలో వెల్లడించారు. ప్రస్తుతం ఫైనలియర్‌లో ఉన్న ముగ్గురు మెకానికల్ విద్యార్థులు ఇప్పటికే అత్యున్నత వార్షిక వేతనాలతో ఉద్యోగ ఉత్తర్వులు సాధించి "ప్రకాశం" కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింప చేశారని రామయ్య వెల్లడించారు. బి.సుధీర్ అనే విద్యార్థి 4 లక్షల వార్షిక వేతనంతో ఇండియన్ నేవీలో ఉద్యోగం సాధించారు. కె.రాకేష్ టిసిఎస్ సాఫ్ట్వేర్‌లో డెవలపర్‌గా ఉద్యోగ పత్రాన్ని అందుకున్నారు. టి.కాశయ్య రూ.7 లక్షల వార్షిక వేతనంతో గ్లోబల్ యు.ఎస్.టికి ఎంపికై కాలేజీ ప్రతిష్ఠను పెంచడంతోపాటు మెకానికల్ బ్రాంచికే వెలుగు తెచ్చారని కరస్పాండెంట్ రామయ్య ఆనందంగా చెప్పారు. ప్రిన్సిపాల్ సి.హెచ్.రవికుమార్ మాట్లాడుతూ అడ్మిషన్లు తక్కువగా ఉన్నా యాజమాన్యం ల్యాబ్‌లలో మౌలిక వసతుల కల్పనలో రాజీలేని ధోరణి చూపడం హర్షనీయమన్నారు. హెచ్‌ఒడి జి.పున్నారావు మాట్లాడుతూ ఇతర బ్రాంచ్ విద్యార్థులకు దీటుగా ఉద్యోగ సాధనకు అవసరమైన శిక్షణలో మెకానికల్ విద్యార్థులను టెక్నికల్ డైరెక్టర్ కె.విజయ శ్రీనివాస్ భాగస్వాములను చేస్తుండటం గమనార్హమన్నారు. కె.కోటయ్య, సీనియర్ ఫ్యాకల్టీ కె.సింగయ్య, సతీష్, సంపత్‌లు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని 14వార్డు శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన బూసి చిన్న కోటేశ్వరరావు వత్తిలో భాగంగా ఖమ్మంలో బేల్దారి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఇటీవల యాక్సిడెంట్‌లో కాలు, చేతికి బాగా దెబ్బతగలడంతో కుటుంబం జరగడం కూడా చాలా ఇబ్బంది పడుతున్న తరుణంలో బూసి చిన్న కోటేశ్వరరావు కుటుంబానికి టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ రూ.10వేలు ఆర్థికసాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

గాయపడిన వారికి 'కంచర్ల' పరామర్శ

ప్రజాశక్తి-కందుకూరు : కుప్పం మున్సిపాలిటీ ఎనిమిదవ వార్డు పలార్లపల్లి వార్డులో రాత్రి వైసిపి రౌడీ మూకలు తెలుగుదేశం పార్టీ కార్యకర్త జగన్‌తో పాటు ఆరు కుటుంబాలపైన సుమారు 150 మంది వైసీపీ రౌడీ మూకలు దాడి చేయడం జరిగింది. అక్కడికి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, చేరుకొని గాయపడిన వారిని పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది. గాయపడిన బాధితులను హాస్పిటల్‌కి వెళ్లి కంచర్ల శ్రీకాంత్ పరామర్శించారు.

వైద్యశాల ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లూరు : స్థానిక విద్యావనరుల కేంద్రం దగ్గర ప్రయివేటు వైద్యశాలను నూతనంగా కందుకూరు ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. డాక్టర్ ఆనంద్ ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోగులకు మంచి వైద్య సౌకర్యం కల్పించాలని దూరప్రాంత పట్టణాలకు వెళ్లకుండా ఇక్కడే అన్ని రకాల వ్యాధులకు వైద్య సౌకర్యాలు అందించాలన్నారు.కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.

డిఎస్‌పికి సత్కారం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు డిఎస్‌పి కండె శ్రీనివాసులును శుక్రవారం జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. మూడేళ్ల పాటు విధులు నిర్వహించిన విధి నిర్వహణ పూర్తి చేసుకున్న శ్రీనివాసులును రాజమండ్రి అర్బన్ డిఎస్‌పి బదిలీ చేస్తూ రెండు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన జర్నలిస్టులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో డిఎస్‌పి శ్రీనివాసులును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ హనీఫ్ కూడా పాల్గొన్నారు.

4న ప్రత్యేక బస్సు

ప్రజాశక్తి-కావలి

కావలి ప్రాంత ప్రజల చిరకాల కోరిక మేరకు ప్రతి పౌర్ణమికి అరుణాచలం గిరిప్రదక్షిణకు వెళ్లే భక్తులు, యాత్రికుల సౌకర్యార్థం గత మాసం లాగే రాబోయే పౌర్ణమి మే 4వ తేదిన ప్రత్యేక బస్సు ఏర్పాటు చేశామని కావలి డిపో మేనేజర్ రావూరు శ్రీనివాసులు తెలిపారు. ఈ బస్సు మే 4వ తేదీ ఉదయం 6గంటలకు కావలిలో బయల్దేరి రాత్రికి అరుణాచలం చేరుతుందని, గిరిప్రదక్షిణ అనంతరం తిరిగి బయలుదేరి 5వ తేదీ సాయంత్రానికి కావలికి వస్తుందన్నారు. ఈ సర్వీస్‌కు సీట్ రిజర్వేషన్ చేయడం ప్రారంభించామని, కావున గిరిప్రదక్షిణకు వెళ్లు కావలి ప్రాంత ప్రజలు, భక్తులు ముందుగా రిజర్వేషన్ చేయించుకోవాలని డియం శ్రీనివాసులు కోరారు.

నేడు జవహర్ నవోదయకు ప్రవేశపరీక్ష

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలో శనివారం జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎగ్జామినేషన్ సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ నియమించబడిన కరటంపాడు జెడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తోట శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని మొత్తం 182 మంది విద్యార్థులు హాజరవుతున్న జవహర్ నవోదయ విద్యాలయ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ శనివారం ఉదయం 11:30 నుండి 1:30 నిమిషాల వరకు నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగే ఈ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ పరీక్షా కేంద్రానికి విద్యార్థులను ఉదయం 9:30 నుండి అనుమతించబడునని తెలిపారు. విద్యార్థులు వారివెంట తప్పనిసరిగా హాల్ టికెట్లు తీసుకొని ఎగ్జామినేషన్ సెంటర్‌కు రావాల్సిందిగా తెలిపారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-కొడవలూరు

బుచ్చిరెడ్డిపాలెం మండలం, జొన్నవాడ దేవస్థానంలో కుంభాభిషేకం మహోత్సవ కార్యక్రమం రెండవ రోజు శుక్రవారం ఉదయం మహా సంకల్పం, గణపతి పూజ, పుణ్యహావాచనం, గ్రహప్రీతి, మృత్సంగ్రహణం, అంకురార్పణ, రక్షా బంధనం, నవగ్రహ పూజ, హోమం, పూర్ణాహుతి, సాయంత్రం వాస్తు పూజ, వాస్తు హోమం, తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కుంభాభిషేక మహోత్సవానికి దాతలు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి భార్య వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు కొలన్ రాజా రెడ్డి భార్య పూజిత దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం

- వాహనాలు గర్ల్స్ హై స్కూల్ రోడ్డు మార్గం వెళ్లాలని కమిషనర్ సూచన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలో పాత పంచాయతీ బస్టాండ్‌కు వెళ్లే మార్గంలో నూతన బస్టాండ్ నిర్మాణం జరుగుతున్నందున వాహనాల రాకపోకలు మార్చినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. శనివారం 29వ తేదీ నుండి మే 7వ తేదీ వరకు ఆ మార్గాన్ని పూర్తిగా వాహనాలు రాకపోకలు రాకుండా మూసి వేస్తామని తెలిపారు. కాబట్టి పట్టణ ప్రజలు వాహనదారులు బి.ఎస్.ఆర్ సెంటర్ నుండి గర్ల్స్ హై స్కూల్ మీదుగా సత్రం పోవాల్సిందిగా కోరుతున్నామన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

మండలంలోని బేవూరు, నువ్వురుపాడు గ్రామాలలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాబోవు ఖరీఫ్ సీజన్ ప్లానింగ్‌లో భాగంగా వ్యవసాయంలో రైతులు ఏ పంటలు వేసుకోవాలి.. వాటిని ఎలా అభివృద్ధి చేసుకోవాలి. అనే విషయంపై ఈ గ్రామాలలో మైక్ ద్వారా ప్రచారం నిర్వహిస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ ఎం.సుబ్బయ్య, పి.ఆర్.పి.నాగరాజు, ఐసిఆర్‌పి సుబ్బరాయుడు, డివిజన్‌లోని ఇతర ఐసిఆర్‌పిలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.